క్లుప్తంగా

నేడు మరికల్ బంద్

మరికల్: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని నిరసిస్తూ మరికల్ హిందూవాహిని ఆధ్వర్యంలో నేడు చేపడుతున్న బుధవారం మరికల్ బంద్‌కు ప్రజలు సహకరించాలని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు రాంప్రకాష్‌గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను గ్రామంలో ఉన్న అఖిలపక్షం పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి బంద్‌కు సహకారించాలని సూచించారు.

ధన్వాడ: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని నిరసిస్తూ నేడు ధన్వాడ బంద్‌కు ప్రజలు సహకరించాలని యువక మండలి సభ్యులు కోరారు.

డీఈఓకి వినతి

నారాయణపేట రూరల్: ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న ఖాళీల భర్తీకి విద్యాశాఖ చేపడుతున్న వలంటీర్ల నియామక ప్రక్రియలో నిజంగా ట్యాలెంట్ కలిగిన అభ్యర్థులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోటకొండకు చెందిన బస్వరాజ్, శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం డీఈఓ అబ్దుల్‌ఘనికి వినతిపత్రం అందించారు.

హైదరాబాద్ తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మాగనూర్: మాదిగ ఎస్సీ వర్గీకరణలో భాగంగా సుప్రీంకోర్టులో వచ్చిన తీర్పు అనంతరం హైదరాబాద్ రానున్న మందకృష్ణ మాదిగ స్వాగతం పలికి విజయోత్సవ ర్యాలీని నిర్వహించనున్న సందర్భంగా మంగళవారం మండలం నుంచి భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరబాద్ బయలుదేరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గజపతి, పెదింటి లక్ష్మణ్, వెంకటయ్య, వాబయ్య, పరమేష్, రాహుల్, నవీన్ పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన



కోస్గి: మండంలోని కొత్తపల్లిలో పంటల నమోదు కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయాధికారి రామకృష్ణ పరిశీలించారు. గ్రామంలోని రైతులు వేసిన పత్తి, వరి పంటలను పరిశీలించి వాటి సస్యరక్షణ కోసం రైతులకు సూచన చేశారు. పంటలకు చీడ పీడల బారిన పడితే వెంటనే మమ్మల్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్‌ల అందజేత



ఊట్కూరు: మండలంలోని మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా లెఫ్టిహ్యాండర్స్ డేను నిర్వహించారు. ఈ మేరకు.. లెఫ్టి హ్యాండర్స్ పలువురిని శాలువాతో సన్మానించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వంశీ నచికేతారెడ్డి, వసంత్‌కుమార్, సభ్యులు సూర్య ప్రకాష్‌రెడ్డి, రమేష్‌బాబు, ఎల్కోటి జనార్దన్ రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అందుబాటులో వైద్యసేవలు



ధన్వాడ: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతిరోజు రోగులకు వైద్యసేవలు అందుతున్నాయని పీహెచ్‌సీ వైద్య అధికారిణి డాక్టర్ కీర్తి అన్నారు. కొంత మంది రెగ్యులర్ డాక్టర్ లేరని రోగులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్న విషయాలు అవాస్తవమని మండలంతోపాటు ఇతర మండల గ్రామాల నుంచి కూడా రోజుకు ఓపీలో 100 నుంచి 150మంది రోగులకు ఇద్దరు డాక్టర్లు పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాల నుంచి వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా చుసుకుంటున్నామని, అంతే కాకుండా ఉచితంగా టెస్టులను సైతం అందుబాటులో ఉంచామని తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

మాగనూర్: ఐక్య ఉద్యమాలతో మెరుగైన పీఆర్‌సీని సాధించుకోగలమని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్ అన్నారు. మండలంలో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వంలో భాగంగా మంగళవారం వివిధ పాఠశాలలో సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. జీఓ 317తో ఉత్పన్నమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటస్వామి, రాజేష్‌కుమార్, రాములు, రాఘవేంద్రచారి, దుబ్బన్న పాల్గొన్నారు.



పేటలో బంద్ సంపూర్ణం



కోస్గి పట్టణంలోని ర్యాలీలో పాల్గొన్న నాయకులు

నారాయణపేట: బంగ్లాదేశ్‌లో హిందు దేవాలయాలపై, హిందులపై దాడులకు నిరసనగా హిందు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన బంద్ ప్రశాంతగా ముగిసింది. పట్టణంలోని వ్యాపార సంస్థలన్నీ మూతపడ్డాయి. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ రణగర్జన చేపట్టారు. వందలాది మంది ర్యాలీలో పాల్గొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్ : బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మండలంలోని కోటకొండలో మంగళవారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. గ్రామంలోని అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసి వేయగా భజరంగ్‌దళ్, బీజేవైఎం నాయకులు విద్యాసంస్థల తరగతులు బహిష్కరించారు. బంగ్లాదేశ్ ఘటన కనువిప్పుకావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, వెంకటేష్, నవీన్, సాయికిరణ్, హెచ్ఎం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మక్తల్: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని నిరసిస్తూ హిందూవాహిని ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో జక్లేర్‌లో అంతర్‌రాష్ట్ర రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ మేరకు.. పలువురు నాయకులు మాట్లాడుతూ.. హిందువులపై దాడులు ఆపే వరకు ఆందోళన చేపడుతామన్నారు. దార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోస్గి: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, హిందు ఆలయం ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో పట్టణ హిందు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినా పట్టణ బంద్ మంగళవారం విజయవంతమైయింది. ఆ దేశంలో హిందుల రక్షణ కోసం మన మందర సంఘీభావం తెలుపుతూ, వారికి మద్ధతుగా ర్యాలీ చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఊట్కూరు: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా మంగళవారం హిందుఐక్య వేదిక ఆధ్వర్యంలో పులిమామిడిలో బంద్ నిర్వహించారు. సుదర్శన్‌రెడ్డి, మహావీర్, వెంకట్‌రాఘవ, కృష్ణ, సురేష్, పాల్గొన్నారు.

ధన్వాడ: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మంగళవారం రాత్రి మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కొవ్వొత్తులతో నిరసన చేశారు. బాలరాజ్, రవి కుమార్‌గౌడ్, నవీన్‌కుమార్‌గౌడ్, పాల్గొన్నారు.

మద్దూరు: బంగ్లాదేశ్‌లో హిందులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని హిందు ఐక్య సంఘాల వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఐక్య సంఘాల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ బంద్ విజయవంతమైంది. సాయిలు, కాశీ, భరత్, రఘు,మదన్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, రాజు, విజయభాస్కర్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.



నారాయణ పేటలో ..



మక్తల్‌లో..

ఇంటింటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

ధన్వాడ: స్వాతంత్ర్య దినోత్సవ వేళ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రధాని పిలుపుమేరకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి, హర్ ఘర్ తిరంగాతో ఏకమవుదాం అనే నినాదంతో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను చేత పట్టుకొని విద్యార్థులు, బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. మండల అధ్యక్షుడు మాకం సురేందర్, జిల్లా నాయకులు ఉమేష్, రాంచంద్రయ్య, ఉదయభాను, మల్లయ్య, విజయ్‌కుమార్, గోపి, శ్రీనివాస్‌గౌడ్, రఘవేందర్, వెంకటేష్, సుదర్శన్, కురుమూర్తి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ధన్వాడలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కరాటే విద్యార్థులకు అభినందన

నారాయణపేట రూరల్: జాతీయ స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచిన ద్వారక స్కూల్ విద్యార్థులను కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి వేర్వేరుగా మంగళవారం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో అమరపాని అన్సియెంట్ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు జిల్లా నుంచి కుమీతె విభాగంలో విజయ్ సింహ, ప్రవీణ్ రాథోడ్, భరత్‌సింహ సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా కథ విభాగంలో అనిల్, శ్రీకాంత్, హరిప్రసాద్ గోల్డ్ మెడల్ గెలుపొందారు. ఈ మేరకు విద్యార్థులతోపాటు కరాటే మాస్టర్ ధర్మేంద్ర అశోక్, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్‌ను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ధన్వాడ: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య అధికారి సౌభాగ్య లక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో డెంగ్యూ కేసు నమోదు అవడంతో ఆమె రోగి ఇంటిని, అలాగే ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల వివరాలను పరిశీలించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. ఇంటి చుట్టు పక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మనం వాడుకునే నీరు నిల్వ ఉన్న వాటినుంచి దోమలు వ్యాప్తి చెందుతుందని ఆమె అన్నారు. డెంగ్యూ వచ్చిన వారికి దోమ కుట్టే అదే దోమ ఇతరులకు కుడితే డెంగ్యూ వ్యాప్తి చెందుతుందని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. డాక్టర్ కీర్తి, కతలప్ప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

ఊట్కూరు: పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శిక్షణ కలెక్టర్ గరిమానరుల అన్నారు. మండలంలోని మంగళవారం బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు రిజిష్టర్‌లను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల కొరత ఉండడంతో విద్యార్థులు వరండాలో చదువుకోవాల్సి వస్తుందని ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ గరిమానరుల

ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వాలి

ఆత్మకూర్: విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్ అందక చదువుకు దూరమవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించి రూ.8 వేల కోట్లు విద్యార్థులకు చెల్లించాల్సి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల మంది విద్యార్థులు రియంబర్స్‌మెంట్ అందక విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో నరేందర్, అరవింద్, మధు, చరణ్, కిరణ్, గణేష్, నవీన్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూర్: మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం తన నివాసంలో అందజేశారు. మండలంలోని మొట్లంపల్లికి చెందిన శారదకు చెక్కును అందించారు. వివిధ అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో చేరి చికిత్స చేయించుకున్న బాధితులకు రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీసభ్యుడు బాలకిష్టన్న, మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు, నాయకులు మచ్చేందర్‌గౌడ్, నాగన్న తదితరులు ఉన్నారు.

సావనీర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నారాయణపేట: భారత స్వాతంత్ర సమరయోధులు, వ్యవసాయ కార్మిక ఉద్యమనేత కామ్రేడ్ హరికిషన్ సింగ్ పేరిట ఢిల్లీలో చేపట్టిన స్మారక భవన నిర్మాణ నేపథ్యంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్రంలోని ఉపాధికూలీల సమస్యలు, భూములసమస్యలపై రాష్ట్రంలో చేపట్టిన ప్రజాపోరాటాల దృశ్యాలతో తీసిన కలర్ ఫుల్ సావనీర్‌ను మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ మేరకు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల పక్షాన నిస్వార్థంగా పోరాటాలు చేసే వారికి కార్యాలయాలు చలా అవసరమన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి. వెంకట్రామారెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ప్రకాష్, హన్మంతు, వెంకటప్ప, బండి వేణుగోపాల్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

స్మశానవాటికకు స్థలం కేటాయించాలి

ధన్వాడ: మండలంలోని స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే భక్త మార్కండేయ స్వామి ఆలయ ఎదుట ఉన్న కమ్యూనిటీ హాల్‌ను మరమ్మతులు చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మరికల్: నాయిబ్రాహ్మణ ప్రతిభ పురస్కారాల అవార్డుల ప్రధానం చేసేందుకు ఎమ్మెల్యే పర్ణికారెడ్డి హాజరు కావాలని ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆహ్వాన వినతి ప్రతాన్నిచ్చారు. ఈ అవార్డులకు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, రఘు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఊట్కూరు: మండలంలోని అవుసలోనిపల్లిలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రకాష్ తండ్రి మూగయ్య (60) అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమ్మోహన్‌రెడ్డి అవుసలోనిపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ శివరాములు, సాయిల్‌గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక దొంగతనం



మాగనూర్: మండల పరిధిలోని వర్కూర్ శివారులో నూరిద్దీన్‌కు చెందిన రీచ్‌లో నుంచి ఇసుక డంపులో కొన్ని టిప్పర్ల ఇసుకను మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఏవరో గుర్తుతెలియని వ్యక్తులు జేసీబీ, టిప్పర్లతో ఇసుకను తరలించుకు వెళ్లినట్లు సమాచారం రావడంతో రీచ్ దగ్గరకు వెళ్లి పరిశీలించామని ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఇసుక దొంగతనం మాట నిజమేనని తెలిపారు. అయితే ఈ విషయంపై రీచ్ యాజమానులు సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక దొచుకువెళ్లిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు నిల్వాడంపులను ప్రభుత్వ అభివృద్ధి పనులకు కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు.. పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏవైనా ప్రధాన సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి చదువులో రాణించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రధానంగా తాగు నీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అతి త్వరలోనే పాఠశాల ఆవరణలో బోరు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ నాయకులు నవీన్, గోపి, నరేష్, అంబ్రేష్, నవీన్, శ్రీకాంత్, నర్మద, నవీత, జ్యోతి, శశికళ, ఉపేంద్ర పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మిషన్ భగీరథనీటి ట్యాంక్ ప్రారంభం

కృష్ణా: మండలంలోని ఆలంపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మిషన్ భగీరథ నీటి ట్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించి గ్రామ దేవతలకు పూజలు చేశారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజప్పగౌడ, సిద్ధప్పగౌడ, నాగేందర్, చేగుంట లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

నారాయణపేట: మధ్యాహ్న భోజనం పథకం స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం అన్నారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో జరిగే ధర్నాలో డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా కార్మికుల కనీస వేతనం రూ. 10వేలు అమలు చేయాలని, పీఎఫ్, ఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించి వారిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఈఓ అబ్దుల్ ఘనికి అందజేశారు. (సీఐటీయూ)జిల్లా అధ్యక్షుడు జయంతి, నాయకులు వెంకటమ్మ, సత్యమ్మ, సుశీలమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



పేటలో డీఈఓకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మాగనూర్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. అనంతరం ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు.. సీఐటీయూ జిల్లా కో–కన్వీనర్ పి. ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. భరత్‌కుమార్, కార్మికులు ప్రమీల, గౌసియా, శంకరమ్మ, సురేఖ, పద్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అకాడమిక్ బోధకుల నియామకంపై హర్షం

నారాయణపేట రూరల్: వెనకబడిన ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అకాడమిక్ బోధకుల నియామకంపై తపస్ ఉపాధ్యాయ సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేర్‌కృష్ణారెడ్డి, నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నారాయణపేట, వికారాబాద్ జిల్లాలో అవసరమైనచోట ప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో టీచర్లను ఏర్పాటుచేసే ప్రక్రియ చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల పదోన్నతులు, బదిలీలతో రిమోట్ ఏరియాలు, ఎస్టీపీఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని, జిల్లాలో 233మంది ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ల నియామకం చేపట్టడం స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. వాస్తవంగా జీఓ 25 ప్రకారం ఎస్‌జీటీ టీచర్లను రిలీవ్ చేయడంతో ఏ మాత్రం న్యాయం జరగలేదని, పూర్తిస్థాయిలో బదిలీ అయిన టీచర్లను స్థానచలనం పొందిన స్కూల్‌లకు పంపి బోధకుల నియామకం చేపట్టిఉంటే బాగుండేదని కోరారు. వేగవంతంగా నియామక ప్రక్రియను చేపట్టడం హర్షదాయకమన్నారు.

ఉపాధిహామీ పనులు అవినీతి లేకుండా కొనసాగించాలి

కృష్ణా: జాతీయ ఉపాధిహామీ పనులు అవినీతి లేకుండగా కొనసాగించాలని డీఆర్డీఓ పీడీ మొగులప్ప అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా మండలంలోని 13గ్రామ పంచాయతీలో ఏప్రిల్ 2022 నుంచి మార్చి, 2024 వరకు గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై నెల రోజులుగా సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీలో పలు విషయాలు బయటపడడంతో అందుకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచనలు అందించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ అధికారులు నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ జానయ్య, ఎంపీఓ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్డీఓ పీడీ మొగులప్ప

రక్షా బంధన్ వారోత్సవాలు ప్రారంభం

మరికల్: సమాజంలో మహిళలపై ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిగి ఉండాలని బ్రహ్మకుమారి ఈశ్వరి నిలయం నిర్వాహకులు మహాదేవి అక్కయ్య అన్నారు. మండలంలోని మంగళవారం వారి నిలయంలో రక్షాబంధన్ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ మేరకు.. ఆమె మాజీ ప్రజాప్రతినిధులకు రాఖీలు కట్టారు. మాట్లాడుతూ అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతిక జరుపుకునే ఈ రక్షబంధన్ మరువలేమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు సునిత అక్కయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గుప్తా, సౌభాగ్యలక్ష్మి, మాధవరెడ్డి, పాల్గొన్నారు.



రాఖీలు కడుతున్న మహాదేవి అక్కయ్య

మహనీయుల విగ్రహాలను శుభ్రపర్చిన నాయకులు

మరికల్: స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహనీయుల విగ్రహాలను నాయకులు శుభ్రపర్చారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఉన్న మహాత్మగాంధీ, డాక్టర్. బీఆర్. అంబేడ్కర్ విగ్రహాలను నాయకులు నీళ్లు పోసి శుభ్రం చేయడమే కాకుండా పక్కన పరిసరాలను కూడా పరిశుభ్రత పర్చారు. ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, వేణు, నరేష్‌గౌడ్, విజయ్, తిరుపతిరెడ్డి, వెంకటేష్, రాజేష్, నిఖిల్, మల్లేష్ పాల్గొన్నారు.



పెన్నుల పంపిణీ

కృష్ణా: మండలంలోని అనాథ పిల్లలను ఉచితంగా చదివిస్తానని మాజీ వైస్‌ఎంపీపీ అంజనేయులు అన్నారు. మంగళవారం మురహర్‌దొడ్డిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన అభిమాన సంఘం నాయకులు చిన్నారులకు పెన్నులు పంపిణీ చేశారు. మాట్లాడుతూ తన జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు ఉచితంగా చదివించడం, వారికి అవసరమయ్యే సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.మురహర్‌దొడ్డి రవి, మహాదేవ్, కుంబరి పాల్గొన్నారు.